www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH CLASS TELUGU MODEL PAPER

## PAPER – I

సమయం: 2 గం. 45 ని. **పార్టు - A & B** గరిష్ఠ మార్కులు: 40

సూచనలు: 1) ప్రశ్నపత్రంలో పార్టు – A, B అనే రెండు విభాగాలుంటాయి.

2) పరీక్ష ప్రారంభంలోనే పార్టు – A తోపాటు పార్టు – B కూడా ఇస్తారు.

3) మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, జవాబులు రాయడానికి 2 గం. 30 నిమిషాలు కేటాయించారు.

4) పార్టు – B సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.

సమయం: 2 గంటలు **పార్టు - A** మార్కులు: 30

**I. అవగాహన - ప్రతిస్పందన** (12 మార్కులు)

**1.** కిందివాటిలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి. 1 × 4 = 4

ఉ. నీరము తప్తలోహమున నిల్చి యనామకమైన నశించు నా
నీరము ముత్యమట్లు నళనీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధమ మధ్యమ నుత్తము గొల్చువారికిన్.

(లేదా)

శా. మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోక, నినుఁ జేర్తున్ నీ గృహం బిప్పుడే,
నా సైన్యంబును దోడుగాఁ బనిచెదన్, నా తల్లిగాఁ దోడుగా
దోసిళ్లన్ నడిపింతు; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ!

**2.** కింది పద్యాల్లో ఒక దాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1 × 4 = 4

వడిగొని చెకులుప్పతిల ............. నిండు వెన్నెలన్

(లేదా)

తనదేశంబు స్వభాష ................. దేవా! భక్త చింతామణీ!

కింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4

అర్థములు నిత్యములు కావు. యౌవనం ఝరీవేగ తుల్యం. జీవనం బుద్బుదప్రాయం. కాబట్టి బుద్ధిమంతుడు సత్వరంగా ధర్మంను సమాచరింపవలెను. సమాచరింపనివాడు పశ్చాత్తాపం బొంది శోకాగ్ని సంతప్తుడగును. నీవతి సంచయము చేసితివి. దాని దోషమిది. కాబట్టి యతి సంచయేచ్ఛతగదు. ఒరులకిచ్చి తాను భుజించినదే తనసొత్తు. పరులకీక తాను గుడువక కూడబెట్టిన ద్రవ్యం చచ్చిన తఱి వెంటరాబోదు.

www.eenadupratibha.net

ప్రశ్నలు:

**3.** ధర్మాన్ని ఆచరింపనివాడు దేనిచే దహింపబడతాడు?

**4.** ఝరీవేగ తుల్యంలా గడిచిపోయేది ఏది?

**5.** మనం ఎల్లప్పుడూ దేన్ని ఆచరించాలి?

**6.** పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** (18 మార్కులు)

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో జవాబులు రాయండి** **4 × 2 = 8**

**7.** మాతృభావన పాఠ్య భాగ నేపథ్యం రాయండి.

**8.** 'జానపదుని జాబు' కవిని గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

**9.** చూడా కర్ణుడి స్వభావాన్ని తెలపండి.

**10.** ఆచార్య నాగార్జునుడి గురించి రాయండి.

**కిందివాటికి 10 – 12 వాక్యాల్లో జవాబులు రాయండి.** **2 × 5 = 10**

**11.** శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

**(లేదా)**

'మాణిక్యవీణ' కవిత సారాంశాన్ని రాయండి.

**12.** పల్లె కష్టాలు తొలిగి కళకళలాడాలంటే ఏం చెయ్యాలో రాయండి.

**(లేదా)**

'ఈ స్త్రీలందరూ ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలచుకుంటే మా గుండెలు బరువెక్కాయి'. అనడంలో పీఠికా కర్తల అంతర్యం ఏమిటి?

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **పార్టు - B** మార్కులు: 10

**III. భాషాంశాలు** $20 \times \frac{1}{2} = 10$

**సూచన:** పార్టు – Bకి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రంలోనే రాసి పార్టు – A సమాధాన పత్రానికి జత చేయండి.

కింద గీత గీసిన పదాలకు సరైన జవాబులను గుర్తించండి.

**13.** రుగ్మత ఉన్న ఈ సమాజం. (అర్థాన్ని గుర్తించండి) ( )

ఎ) ధనం బి) జబ్బు సి) తేడాలు డి) భేదాలు

**14.** కరవటంబున జగదండ ఖండమమరె. (అర్థాన్ని గుర్తించండి) ( )

ఎ) భరిణె బి) పళ్లెం సి) గాజులు డి) చీకటి

**15.** కార్తీక పౌర్ణమి రోజు కౌముది అద్భుతంగా ఉంటుంది. (సమానార్థక పదాలు గుర్తించండి) ( )

ఎ) తిమిరం, చీకటి బి) కడలి, అంబోధి సి) వెన్నెల, చంద్రిక డి) మేఘం, అంబుదం

**16.** మిన్నులు పడ్డ చోటు నుంచి (సమానార్థక పదాలు గుర్తించండి) ( )

ఎ) గ్రహం, శకలం బి) వెలుగు, కాంతి సి) కడలి, సంద్రం డి) ఆకాశం, గగనం

**17.** పురంధ్రీ లలామ (వ్యుత్పత్యర్థాన్ని గుర్తించండి) ( )

ఎ) గృహమును ధరించునది బి) నీటిని ధరించునది సి) శివుడి భార్య డి) విష్ణువు భార్య

**18.** పున్నామ నరకం నుంచి రక్షించేవాడు ఎవరు? (వ్యుత్పత్త్యర్థక పదాన్ని గుర్తించండి) ( )

ఎ) పున్నాగ బి) పురుహూతుడు సి) పుత్రుడు డి) దేహి

**19.** భక్తి గౌరవములతో పల్కె. (వికృతిని గుర్తించండి) ( )

ఎ) గావరము బి) గావమురః సి) గారవము డి) గౌవరము

**20.** అనయము దోసము (ప్రకృతిని గుర్తిచండి) ( )

ఎ) దోసం బి) విషం సి) దొషం డి) దోషం

**21.** పుట్టలో నుంచి వస్తున్న కుండలిని, పింఛం విప్పిన కుండలి చూసింది. (నానార్థాలు గుర్తించండి) ( )

ఎ) పాము, ఏనుగు బి) నెమలి, గద్ద సి) పాము, నెమలి డి) నక్క, నెమలి

**22.** కృషితో నాస్తి దుర్భిక్షమ్ (నానార్థాలు గుర్తించండి) ( )

ఎ) వ్యవసాయం, ప్రయత్నం బి) ప్రయత్నం, కరవు సి) అనావృష్టి, కరవు డి) అతివృష్టి, వరదలు

**23.** 'అ, ఇ, ఉ, ఋ' అనే వర్ణములకు అవే వర్ణములు పరమైతే వాటి దీర్ఘములు ఏకాదేశమవుతాయి'.
(ఇది ఏ సంధి సూత్రం) ( )

ఎ) గుణ సంధి బి) సవర్ణదీర్ఘ సంధి సి) అకార సంధి డి) ఇకార సంధి

**24.** 'పూరెమ్మ' అందంగా ఉంది (విడదీసిన రూపాన్ని గుర్తించండి) ( )

ఎ) పూ + రెమ్మ బి) పూ + కొమ్మ సి) పూవు + రెమ్మ డి) పూవు + కొమ్మ

**25.** కిందివాటిలో ద్వంద్వ సమాసానికి ఉదాహరణ గుర్తించండి. ( )

ఎ) కూరగాయలు బి) పంకజనాభుడు సి) దాశరథి డి) అర్ధరాత్రి

**26.** నాలుగు దిక్కులకు నీవే దిక్కు. (ఏ సమాసం) ( )

ఎ) బహువ్రీహి సమాసం బి) షష్ఠీతత్పురుష సమాసం

సి) ద్విగు సమాసం డి) కర్మధారయ సమాసం

**27.** మత్తేభం (గణాలు గుర్తించండి) ( )

ఎ) భరనభభరవ బి) నజభజజజర సి) సభరరనమయవ డి) సభరనమయవ

**28.** ఆటవెలది యతి స్థానం ఎన్నో అక్షరం? ( )

ఎ) 10వ అక్షరం బి) 5వ గణం 1వ అక్షరం

సి) 4వ గణం 1వ అక్షరం డి) 3వ గణం 1వ అక్షరం

**29.** మంత్రములతో (ఏ గణమో గుర్తించండి) ( )

ఎ) ర బి) య సి) న డి) భ

**30.** 'దనుజూడ శేషుండు తలుపులు దెఱచిన
బలిమందిరంబు వాకిలియె యనగ' (అలంకారాన్ని గుర్తించండి) ( )

ఎ) ఉపమాలంకారం బి) రూపకాలంకారం సి) ఉత్ప్రేక్షాలంకారం డి) అతిశయోక్తి అలంకారం

**31.** జాతి, గుణ క్రియాదులను వర్ణించే అలంకారం ఏది? ( )

ఎ) అర్థాంతరన్యాస బి) స్వభావోక్తి సి) శ్లేష డి) ఉపమా

**32.** 'వృత్త్యనుప్రాస' అలంకారానికి ఉదాహరణను గుర్తించండి. ( )

ఎ) మిమ్ము మాధవుడు రక్షించుగాక బి) చూరుకు, తేరుకు, యేరుకు, నారుకు నరవరులిలలోన్

సి) శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ డి) అనాథనాథ నీకు వంద వందనములు

**రచయిత: కె. లీలాకుమార్**



www.eenadupratibha.net